
https://vijayamdaily.com
విజయం
అక్షర సమరానికి నాంది..
ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం
పేజీలు : 08
ఆదివారం / మార్చి 12 / 2023
https://vijayamdaily.com





# ఐదు గ్రామ పంచాయతీల సంగతేంటి..?

- ఊరికించారు..ఊసురమనిపించారు..
- వెనక్కి తెచ్చుకోవడం అటకెక్కినట్లేనా..?
- ఐదుగ్రామాల విషయంలో తెలంగాణ ప్రభుత్వం విఫలం
- పోలవరం ఎత్తు తగ్గించడంలో కెసిఆర్ వెనకడుగు
- పోలవరంతో ఆంధ్రకు వనగూరి అవకాశం ఏమైనా ఉందా..?
- ఆందోళన చేయడంలో వేచి చూస్తున్న పార్టీలు
- ఐదు గ్రామాలు రాకతో తెలంగాణకు మేలు అంటున్న విశ్లేషకులు

2లో..

గోదావరి ఉగ్రరూపం దాల్చించింది.. వరదలు బీభత్సవం సృష్టించాయి.... ప్రజలు భయానిక వాతావరణం నడుమ ఆ నలుపది రోజులు జీవనం సాగించారు.. అయినప్పటికి అస్తినష్టం జరిగింది కానీ..ప్రాణనష్టం లేదు.. ఆ విషయంలో ప్రభుత్వం సక్సెస్ అయ్యింది.. గోదావరి కట్ట కాపాడింది..జనం సంతోషంలో ఉన్న సమయంలోనే తెలంగాణ ప్రభుత్వం ఆ గ్రామ పంచాయతీల అంశం తెరపైకి తెచ్చింది.. మా ఊళ్లు మాకిచ్చేయండి అని ప్రశ్నించింది.. ఏపీ ప్రభుత్వంపై చిర్రుబుర్రులాడింది.. ఐదుగ్రామాలిచ్చే వరకు వదిలేది లేదని సీఎంతో సహా రాష్ట్ర మంత్రివర్గం

# ఢిల్లీలో ఎంపీపీల సందడి



## ఎంపీ నామ నాగేశ్వరరావు ఆహ్వానంతో స్టడీ టూర్‌కు వెళ్లిన ఎంపీపీలు

### విజ్ఞాన సముపార్జన కోసం వివిధ చారిత్రక ప్రదేశాల సందర్శన

ఖమ్మం ప్రతినిధి, మార్చి 11(విజయం న్యూస్):

బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ఆహ్వానం మేరకు స్టడీ టూర్‌లో భాగంగా ఖమ్మం జిల్లాకు చెందిన ఎంపీపీల బృందం శనివారం న్యూఢిల్లీ చేరుకుంది.విజ్ఞాన సముపార్జనలో భాగంగా న్యూఢిల్లీలోని పలు చారిత్రక ప్రాధాన్యం ఉన్న ప్రదేశాలను ఈ సందర్భంగా సందర్శించి తిలకించారు. ఈ రోజు చారిత్రక ప్రదేశాలైన హ్యూమాయూన్ స్మారక మందిరం(సమాధి ), ఇండియాగేట్, రెడ్ పోర్ట్, లోటస్ టెంపుల్, కాల్ కజయ్ మందిర్, హనుమాన్ టెంపుల్, 2లో..

# భట్టి పాదయాత్రకు సై



- టూర్ షెడ్యూల్ ఖరారు..ప్రకటించిన సీఎల్పీ నేత భట్టి
- ఈనెల 16 నుంచి జూన్ 15 వరకు 91 రోజుల పాటు పాదయాత్ర
- ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం నుంచి షూరు
- ప్రకటించిన సీఎల్పీ నేత భట్టి విక్రమార్క

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

సీఎల్పీ నేత, మధిర ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క మరోసారి పాదయాత్రకు సిద్ధ మైయ్యారు. ఏఐసీసీ మాజీ అధ్యక్షుడు, ఎంపీ రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా చేపట్టిన భారత్ జోడో యాత్రను అనుసరిస్తూ హత్ సే హత్ జోడో అభియాన్ యాత్ర కు ఏఐసీసీ పిలుపునివ్వగా, 3లో..



## కాంగ్రెస్ కార్పొరేటర్లపై చిన్న చూపా..?

- స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ కేటాయింపులో తీవ్ర అన్యాయం
- ప్రతి పక్షాల డివిజన్ లో ప్రజల ఓట్లు అడగరా
- అభివృద్ధి అంటే అధికార పార్టీ డివిజన్లేన
- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్

3లో..

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

ప్రతి పక్ష కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లపై ప్రభుత్వం చిన్న చూపు చూస్తోందని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవ రెడ్డి భవనంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..ఇటీవల

# బండిసంజయ్‌పై బీఆర్ఎస్ ఫైర్

## కవితమ్మ పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు భగ్గుమన్న ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ నేతలు

2లో..

### రాస్తారోకోలు.. ధర్నాలు.. దిష్టిబొమ్మ దగ్ధాలు

### బండి సంజయ్ ను అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ పోలీస్ స్టేషన్ల్ ఫిర్యాదు



(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితమ్మ పై బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ చేసిన అనిచిత వ్యాఖ్యలను ఖండిస్తూ ఖమ్మం జిల్లా వ్యాప్తంగా శనివారం నిరసన కార్యక్రమాలను చేపట్టారు. బండి సంజయ్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.. నిరసన, రాస్తోరోకోలు చేశారు. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎమ్మెల్సీ ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ పిలుపుతో ఖమ్మం నియోజవర్గంలో పెద్ద ఎత్తున బండి సంజయ్ దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన తెలియజేసిన మహిళా కార్పొరేటర్, మహిళా సోదరీమణులు

# ఐదు గ్రామ పంచాయతీల సంగతేంటి..?

**మొదటి పేజీ తరువాయి..**

**తెల్చేసింది.. ఫలితంగా రెండు తెలుగు రాష్ట్రాల నడుమ కొత్త పంచాయతీ ఏర్పడింది.. ప్రభుత్వాల నడుమ వార్ నడిచింది.. ఆ చర్చ సుమారు రెండు నెలలు సాగింది.. ఆ తరువాత తూస్.. సడిసప్పిడి లేదు.. ఆ ఐదు గ్రామాల గురించి మాట్లాడిన నాథుడే కరువైయ్యారు.. అటు ఏపీ ప్రభుత్వం.. ఇటు తెలంగాణ ప్రభుత్వం ఆ ఐదుగ్రామాల గురించి ఊసేత్తడం లేదు.. కనీసం ప్రతిపక్షం స్పందించడం లేదు.. భద్రాచలం ఎమ్మెల్యే మినహా ఎవరు మాట్లాడిన పాపానపోలేదు.. మరి కొద్ది నెలల్లోనే ఎన్నికలు వస్తున్న సందర్భంలో ఆ ఐదు గ్రామాలపై 'విజయం' ప్రతినిధి అందించే ప్రత్యేక కథనం**

(తమ్మిశెట్టి, ఇల్లెందు-విజయంన్యూస్)

గోదావరి ప్రతి సంవత్సరం జూలై ఆగస్టులో ఉగ్రరూపం దాల్చే ప్రజలను భయాందోళనకు గురి చేస్తున్నది.. ప్రతి ఏడాది లాగా వరదలు వచ్చినప్పటికి గత ఏడాది జులైలో భయంకరమైన వరదలు వచ్చిన విషయం అందరికీ తెలిసిందే .1986 తరహా గోదావరి ఉప్పొంగింది. ఎప్పుడు లేనంతగా 71.56 అడుగులకు గోదావరి ఉగ్రరూపం చూశాము.. తద్వారా వందలాధి గ్రామాలు నీటమునిగాయి.. వేలాధి ఇండ్లు నీటమట్టమైయ్యాయి.. అస్తినష్టం జరిగింది.. అయితే ప్రభుత్వ ముందుచూపు, రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ముందుచూపు, అక్కడే ఉండి పర్యవేక్షణ చేయడం వల్ల ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు..కానీ ఈ సమయంలో యావత్తు తెలంగాణ వణికిపోయింది. వరదలు ఊళ్లను ముంచేస్తాయా..? ప్రజలకు ప్రాణనష్టం ఉంటుందని భయపడ్డారు. ముఖ్యంగా తెలంగాణ నుంచి ఆంధ్రలో కలిసిన ఐదు గ్రామ పంచాయతీల ప్రజలు గజగజవణికిపోయారు.. ఆ ఐదు గ్రామాలను వరద ముంచేత్తింది.. ఇండ్లన్ని ఈతకొట్టాయంటే నమ్మాల్సిందే.. ప్రజలు సురక్షితప్రాంతాలకు తరలివెళ్లిపోవడం వల్ల పెద్దగా నష్టం జరగలేదు. కానీ ఆ ఐదు గ్రామ పంచాయతీల ప్రజలు మాత్రం క్షణంక్షణం ప్రాణం అన్నట్లుగా ఆ నెల రోజులు వణికిపోయారు.

**- పోలవరం వల్ల ఎవరికి ప్రయోజనం..?**

పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గించాల్సిందే రీ డిజైన్ చేయకుండా ప్రాజెక్ట్ నిర్మిస్తే చాలా అనర్థాలు ఎదురయ్యే అవకాశం లేకపోలేదు. భద్రాచలం ముప్పుకు గురి అవకాశాలు లేకపోలేదు శ్రీరాముని పాదాలు తాకే ప్రమాదం ఉంది. ఈ పరిణామం పట్ల తెలంగాణ ఎంపీలు పార్లమెంట్లో అస్త్ర శాస్త్రాలు సంధించిన దాఖలాలు లేవు. మరో విషయం ఏమిటంటే పోలవరం నిర్మాణాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. పార్లమెంట్లో పోరాడుతున్న తెలంగాణ ఎంపీలకు సోయలేదు. వనగూరే. నిజానికి పోలవరం వల్ల ప్రయోజనాలు తక్కువ. ప్రయోజనాల కంటే ప్రమాదం ఎక్కువ అని విశ్లేషకులు భావిస్తున్నారు. సీమాంధ్ర పాలకులు అక్కడ ప్రజలకు అరిచేతులు వైకుంఠం చూపిస్తున్నారు.



పోలవరం వల్ల లాభాలు ఉన్నాయని సాగుతాగినికి కొదవ ఉండదంటూ చెబుతున్నారు. ఇది అవాస్తవం. చరిత్రను పరిశీలిస్తే భారీ ప్రవాహం మధ్య ప్రవహించే నదిపై ఎక్కడ ప్రాజెక్టు కట్టిన దాఖలు లేవు నూతన సాంకేత పరిజ్ఞానంతో ముందుకు సాగుతున్న అగ్రదేశాల సైతం అందుకు ఎనకాడుతున్నాయి ఎవరు చేయని సాహసం పోలవరంపై చేయడం పట్ల జలాన్నిపూణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**- పోలవరం వల్ల ఆదివాసీల జీవనానికి ప్రమాదం.??**

పోలవరం ప్రాజెక్టు వల్ల తెలంగాణకు జరిగిన నష్టం అనేది ఈ ప్రాజెక్టు నిర్మిస్తే ఆదివాసీల జీవనానికి జీవితానికి జరిగిన నష్టం అంతా ఇంత కాదు. తెలంగాణలో 773 ఆదివాసి గ్రామాలు జల సమాధి అవుతున్నాయి. రెండు లక్షల మంది ఆదివాసీలు నిరాశ్రయులు కానున్నారు. ఇతర ప్రాంతానికి వలస వెళ్లే పరిస్థితి ఏర్పడింది. ఇతర ప్రాంతాలకు వెళ్తే స్వేచ్ఛ స్వతంత్రాన్ని కోల్పోనున్నారు. అది చట్ట వ్యతిరేకం కేంద్రం చెప్పినట్టు తెలంగాణ పోరాటం ఎక్కడ చేసిన దాఖలాలు లేవు. జాతీయ గిరిజన విధానంలో 50వేల మంది గిరిజనులు నిర్వాసిలే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. గ్రామ సభలు నిర్వహించాల్సి ఉన్నప్పటికీ తెలంగాణ ప్రభుత్వం ఇంతవరకు దానిపై చర్చించలేదు. పీసా చట్టం కింద గ్రామ సభ నిర్వహించిన దాఖలు లేవు పోలవరం ప్రాజెక్టు పూర్తయితే ఒక లక్ష పదివేల 567 ఎకరాలు ప్రాజెక్టు కింద కోల్పోవాల్సి వస్తుంది. 30 వేల ఎకరాలు కోల్పోవాల్సి వస్తుంది. ఆదివాసి కుటుంబాలు గుట్టలు దిగి మైదానం ప్రాంతానికి వెళ్లాల్సి ఉంటుంది. కుటుంబాలు గుట్టలు దిగి వలస వెళ్లాల్సి వస్తుంది. మూడు లక్షల మంది ఆదివాసీలు తమ జీవన ఉపాధి కోల్పోవాల్సి ఉంటుంది. 2013 సెక్షన్ 3 ప్రకారం 139 గ్రామాలను సీమాంధ్రలో కలపాలని నాటి ప్రభుత్వం భావించింది. ఈ నిర్ణయం సరికాదు. ఆ తర్వాత అడవి ప్రాంతం ప్రమాదం ఉన్న మరో 56గ్రామాలు కలిపి 195 గ్రామాలు ఆంధ్రలో కలుపుతూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం ముంపు గ్రామాలు భద్రాచలం మండలంలోని భద్రాచలం రెవెన్యూ గ్రామం మినహాయించి 117 గ్రామాలు ఆంధ్రలో కలిపారు. కూనవరం లోని 65 గ్రామాలు, చింతూరులోని 108 గ్రామాలు, విఆర్ పురం లోని 73 గ్రామాలు, వేలేరుపాడు మండలంలోని 65 గ్రామాలు, కుక్కునూరు గ్రామంలోని 59 గ్రామాలు, బూర్గంపాడు మండలంలోని 37 గ్రామాలను కేంద్రం ఆంధ్రాలో విలీనం చేసింది మొత్తంగా 524 గ్రామాలు 2920 విస్తీర్ణం ఆంధ్ర కోల్పోవాల్సి వచ్చింది. వేలమంది నిర్వాసితులయ్యే ప్రాజెక్టు పిసా 170 యాక్ట్ చట్టాల ప్రకారం గ్రామసభలు నిర్వహించాల్సి ఉంటుంది. ఐదో షెడ్యూల్లో పిసా 170 చట్టాలను అమలు చేయాల్సి ఉంది. అందుకు విరుద్ధంగా జరిగేదంతా జరుగుతుంటే తెలంగాణ ప్రభుత్వం ఏమి చేయకపోవడం దుర్మార్గమైన చర్య.

**- ఐదు గ్రామ పంచాయతీల సంగతేంటి..?**

భద్రాచలానికి ఆనుకొని ఉన్న ఐదు గ్రామాలు రెండు రాష్ట్రాల మధ్య సతమతమవుతున్నాయి. ఇటీవల వచ్చిన వరదలు ప్రజలు ఉక్కిరిబిక్కిరయ్యారు. ఐదు గ్రామాలు మునిగిపోయే ప్రమాదం ఉంది.. ఇప్పుడు కాకపోయిన ఏదో ఒక వరదల ప్రభావానికి రాబోయే రోజుల్లో ఆ ఐదు గ్రామ పంచాయతీలు మునిగిపోవాల్సిందే.. అందుకే ఆ గ్రామాలను కాపాడుకోవాలంటే గోదావరి అనకట్ట పెంచాలి.. పోలవరం ఆయకట్టు తగ్గించాల్సి ఉంది.. తద్వారా ఆ ఐదు గ్రామాలు జీవం పోసుకునే అవకాశం ఉంది. ఆదే విషయాన్ని తెలంగాణ ప్రభుత్వం కేంద్రానికి చెప్పింది.. ఆ ఐదు గ్రామ పంచాయతీలను మాకు అప్పగించండి అని కోరింది. పోలవరం ఎత్తు తగ్గించాలని వాధించింది. దీంతో ఇరు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరిపై ఒకరు విమ్మర్శలు చేసుకున్నారు. ఐదు గ్రామ పంచాయతీలను వదలమంటే.. భద్రాచలాన్ని వదిలేయండి మీ వల్ల కాదంటూ సవాల్ చేసిన పరిస్థితి ఆంధ్రమంత్రులకు ఏర్పడింది.. ఈ విషయంపై రాష్ట్ర ప్రభుత్వం గట్టిగా వాధించినప్పటికి ఫలితం లేకపోయింది. ఆంధ్ర,తెలంగాణ మధ్య ఆ ఐదు గ్రామ పంచాయతీ ప్రజలు నలిగిపోతున్నారు. వరదల సమయంలో రెండు రాష్ట్రాల మంత్రులు మాటలు తూటాలు పేల్చుకున్నారు. వరదలు వెనక్కి తగ్గేసరికి వాళ్లు వెనక్కి తగ్గారు. అప్పటి వరకు ఎగిసిపడిన తెలంగాణ మంత్రుల మాటలతూటాలు..నిప్పుపై నీళ్లు చల్లితే చల్లారినట్లుగా తూస్ మన్నారు.. ఆగస్టు వరకు పోరాటం చేసిన తెలంగాణ మంత్రులు, సెప్టెంబర్ నుంచి ఆ ఊసే మర్చిపోయారు. పక్క రాష్ట్రం కూడా ఆ ఊసే ఎత్తడం లేదు. దీంతో పోలవరం ముంపు గ్రామాల సంగతి, పోలవరం ఎత్తు సంగతి వదిలేశారు.. నీటిలో బుడగలుగా మంత్రుల మాటలు మారిపోయాయి. ఫలితంగా ఐదుగ్రామ పంచాయతీల ప్రజల గోస మళ్లీ మొదటికి వచ్చింది.. తెలంగాణలో కలిస్తే అన్ని విధాలుగా సహాయ సహకారాలు ఉంటాయని ఆ గ్రామ గ్రామాల ప్రజలు ఆలోచించినప్పటికి తెలంగాణ ప్రభుత్వం వారికి చేసింది ఏమీ లేదు. కేసిఆర్ అక్కడి వరకి వచ్చి వరదల సమయంలో ప్రారంభించడం. తప్ప ఐదు గ్రామాల కోసం పోరాడి దాఖలు లేవు. కనీసం ఎంపీలు ఐదు గ్రామాల కోసం పోరాడిన అంశాలు లేవు. ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం కేంద్రంతో కొట్లాడి ఐదు గ్రామాల ప్రజలను తెలంగాణలో విలీనం చేసేందుకు తమ వంతు కృషి చేయాల్సిన అవసరం ఎంతయిందని ఎంతైనా ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. లేకపోతే ప్రజా పోరాటం ద్వారా ఉద్యమాలతో పయనించేందుకు సిద్ధమవుతున్నారు.

## ఎండిపోతున్న పొలాలను పరిశీలించిన ఎమ్మెల్యే సండ్ర

**తల్లాడ మార్చి11 (విజయం న్యూస్)**



తల్లాడ మండల పరిధిలోని పలు గ్రామాలలో నీరు వెండి పోతున్న పంట పొలాలను శనివారం ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు సరిపడా సాగునీరు అందించేందుకు అధికారులతో మాట్లాడతానని సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు.తల్లాడ మండలంలోని బిల్లుపాడు గ్రామంలో సిరిపురం ఎన్ఎస్పి కాల్వ పరిధిలోని 500 ఎకరముల పంట ఎండిపోయి బీట్లు భారీ ఉన్న పొలాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక రైతులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. సాగునీరు రాకపోవడంతో పొలాలు ఎండిపోతున్నాయని ఎమ్మెల్యేకు ఆక్షేపించారు. దీంతో బిల్లుపాడు ఎంపీటీసీ రుద్రాక్ష బ్రాహ్మం ఆధ్వర్యంలో ఆయన పంట పొలాలను సందర్శించి రైతులతో మాట్లాడారు. రైతులెవరు ఆదైర్య పడోద్దని, ఎన్ఎస్పి ఉన్నతాధికారులతో మాట్లాడి సాగునీరు వచ్చేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట డీసీఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు దుగ్గిదేవర వెంకటలాల్, కేతినేని చలపతిరావు, ఇంజం కృష్ణార్జున రావు,ముప్వ మురళి, రైతులు పాల్గొన్నారు.



# ఢిల్లీలో ఎంపీపీల సందడి

**మొదటి పేజీ తరువాయి..**

టెర్మినల్ తదితర చారిత్రక ప్రదేశాలను ఎంపీపీలు సందర్శించారు. ఈ బృందం లో ఖమ్మం జిల్లాకు చెందిన ఎంపీపీలు సామినేని హరిప్రసాద్(ముదిగొండ), దొడ్డా శ్రీనివాసరావు(తల్లాడ), ఎల్. వినీల్ కుమార్(పెనుబల్లి), పగుట్ల వెంకటేశ్వరరావు(వేంసూర్), కొపూరి పూర్ణయ్య(చింతకాని), బాణోత్ శ్రీనివాస్(కూసుమంచి), బొడా మంగీ లాల్ (తిరుమలాయపాలెం), భూక్యా గౌరీలాల్య (రఘునాధ పాలెం), వజ్జా రమ్యవజ్జా శ్రీనివాసరావు(నేలకొండపల్లి), దొడ్డా హైమావతిశంకర్ రావు(సత్తుపల్లి), కోట పావని, వేల్పుల భాస్కర్ రావు (వైరా), మాలోత్ శకుంతలకిషోర్ (సింగరేణి), దేవరకొండ శిరీష చిరంజీవి(ఎర్రుపాలెం), కంకణాల సౌభాగ్యంగోపాలరావు(బోనకల్), బాణోత్ సునీతరాందాస్ (కామేపల్లి) తదితర 23 మంది సభ్యులు ఆదివారం కూడా ఆగ్రాతో పాటు పలు చారిత్రక ప్రదేశాలను సందర్శిస్తారు.




# బండిసంజయ్‌పై బీఆర్ఎస్ ఫైర్

**మొదటి పేజీ తరువాయి..**

మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు నిరసన తెలిపారు. ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య , ఎమ్మెల్సీ ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ పిలుపుతో సత్తుపల్లి నియోజకవర్గంలో పెద్ద ఎత్తున మహిళా సోదరీమణులు, మహిళా బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ దిష్టిబొమ్మ దగ్ధం చేసి బండి సంజయ్ దిష్టిబొమ్మ ను చెప్పులతో కూడుతూ నిరసనను తెలిపారు. ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ పాలేరు నియోజకవర్గం లో పెద్ద ఎత్తున మహిళా సోదరీమణులు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన తెలిపారు. ఒక పార్టీకి రాష్ట్ర అధ్యక్షుడు హెూదాలో ఉండి బండి సంజయ్ ఒక ఉన్నతమైన పదవిలో కొనసాగుతూ తెలంగాణ కీర్తిని ప్రపంచ నలుమూలలలో చాటిన మహిళపై చేసిన అనిచిత వ్యాఖ్యలతో బిజెపి పార్టీకి, మహిళా లపై ఉన్న గౌరవం ఏమిటో అర్థం అవుతుందని తెలిపారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా బీజేపీ పాలిత రాష్ట్రాలలో మహిళలపై అత్యధికంగా ఎందుకు దాడులు జరుగుతున్నాయో బండి సంజయ్ వ్యాఖ్యలతో అర్థమవుతుందని తెలిపారు. బండి సంజయ్ చేసిన ఈ వాక్యాలను మహిళా లోకమంతా తీవ్రస్థాయిలో ఖండిస్తున్నామని తెలుపుతూ బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై గవర్నర్ తమిళసై ఒక మహిళగా స్పందించి చర్యలు తీసుకోవాలని, ఒక పార్టీకి అధ్యక్షుడు హెూదాలో బండి సంజయ్ కొనసాగే అర్హత లేదంటూ డిమాండ్ చేస్తూ వెంటనే బండి సంజయ్ ని అరెస్టు చేయాలని ఖమ్మం జిల్లా మహిళా సోదరీమణులు కోరారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున బిఆర్ఎస్ పార్టీ మహిళ ప్రజాప్రతినిధులు, వివిధ సామాజిక వర్గాల మహిళ సోదరీమణులు, బిఆర్ఎస్ పార్టీ మహిళా నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భట్టి పాదయాత్రకు సై



మొదటి పేజీ తరువాయి..

ఆ యాత్రలో భాగంగా సీఎల్పీ నేత భట్టి విక్రమార్క రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్ర చేయనున్నారు. ఇటీవలే కొద్ది నెలల క్రితం మధిర నియోజకవర్గంలో, ఆ తరువాత కూసుమంచి నుంచి సత్తుపల్లి వరకు పాదయాత్ర చేపట్టిన భట్టి విక్రమార్క రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించేందుకు సిద్ధమైయ్యారు. ఈ మేరకు ఇటీవలే ఏఐసీసీకి లేఖ రాయగా పాదయాత్ర చేసేందుకు ఏఐసీసీ అనుమతినిచ్చింది. దీంతో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్ర చేసేందుకు సిద్ధమైయ్యారు. ఈ మేరకు ఆయన శనివారం అధికారికంగా ప్రకటించారు. గాంధీభవన్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన పాదయాత్ర టూర్ షెడ్యూల్ ను ప్రకటించారు.

**- పాదయాత్ర టూర్ షెడ్యూల్‌ను ప్రకటించిన భట్టి**

హాత్ సే హాత్ జోడో అభియాన్ యాత్ర కొనసాగింపుగా ఈనెల 16 నుంచి జూన్ 15 వరకు 91 రోజులపాటు పాదయాత్ర చేస్తున్నట్లు భట్టివిక్రమార్క ప్రకటించారు. 16న ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం, బజరహత్నూర్ మండలం, పిప్పిరి గ్రామంలో సాయంత్రం నాలుగు గంటలకు పాదయాత్ర మొదలవుతుందని తెలిపారు. ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు 39 నియోజకవర్గాల్లో 1365 కిలోమీటర్ల మేర పాదయాత్రను డిజైన్ చేశారని తెలిపారు. బోథ్, ఖానాపుర్, ఆసీఫాబాద్, బెల్లంపల్లి, చెన్నూరు, మంచిర్యాల, ధర్మపూరి, పెద్దపల్లి, హుజురాబాద్, హుస్నాబాద్, వర్ధన్నపేట, వరంగల్ వెస్ట్,ఘనపూర్, జనగాం, అలేరు, భువనగిరి, ఇబ్రహింపట్నం, మహేశ్వరం, రాజేంద్రనగర్, శేర్ లింగపల్లి, చేవేళ్ల, శాదనగర్, జడ్చర్ల, నాగర్ కర్నూల్, అచ్చంపేట, కల్వకుర్తి, దేవరకొండ, మునుగోడు, నల్గొండ, నార్కెట్ పల్లి, సూర్యపేట, కోదాడ, మధిర, వైరా, సత్తుపల్లి, అశ్వరరావుపేట, కొత్తగూడెం, ఇల్లందు, ఖమ్మం నియోజకవర్గాల్లో పాదయాత్ర కొనసాగుతుంది. ఖమ్మం నగరంలో ముగింపు సభ జరగనుంది. ఈ సభకు రాహుల్ గాంధీ కానీ, ప్రియాంకగాంధీని ఆహ్వానించే అవకాశం ఉంది.

**- సీనియర్లంతా ఏకమయ్యే అవకాశం ఉందా..?**

ఒక వైపు రాష్ట్రంలో పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి హాత్ సే హాత్ అభియాన్ యాత్ర కొనసాగిస్తుండగా మరో వైపు రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్రను కొనసాగించేందుకు సీఎల్పీ నేత భట్టి విక్రమార్క సిద్ధమైయ్యారు. అయితే రాష్ట్ర పీసీసీలో కొత్త, పాత అనే అంశంపై వర్గపోరులో భాగంగా సీనియర్లందరు సీఎల్పీ నేత భట్టి విక్రమార్క చేపట్టే పాదయాత్రకు హాజరైయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు, కొమట్ రెడ్డి వెంకట్ రెడ్డి, జగ్గారెడ్డి, పోడెం వీరయ్య, జానారెడ్డి, లాంటి ఎందరో సీనయర్లు ఈ పాదయాత్రకు హాజరైయ్యే అవకాశం ఉంది. అయితే ఈ యాత్రను భారీ జన సమీకరణతో సక్సెస్ చేసి రేవంత్ రెడ్డిది ఏమి లేదు, మేము బలంగానే ఉన్నామనే విధంగా ఈ యాత్ర చూపించే అవకాశాలున్నాయి.

**- బీఆర్ఎస్ పై మండిపడిన సీఎల్పీ నేత భట్టి**

రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు నెరవేరాలని కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇచ్చిందని, కానీ బిఆర్ఎస్ దశాబ్ద పరిపాలనలో తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నిర్వీర్యం చేసిందన్ని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ఆరోపించారు. బిఆర్ఎస్ పరిపాలనలో ఏ ఒక్క లక్ష్యాన్ని చేరుకోలేదు. దీంతో ప్రజలు నిరాశ నిస్పృహల్లో ఉన్నారు. నిరాశ నిస్పృహల్లో ఉన్న ప్రజలకు ధైర్యం ఇచ్చి వారికి మేము అండగా ఉన్నామని చెప్పడానికే నేను పాదయాత్ర చేస్తున్నాను. నీళ్లు, నిధులు, నియామకాలు, ఆత్మగౌరవం, తెలంగాణ లక్ష్యాలు కాంగ్రెస్ తోనే సాధ్యమవుతుందని పాదయాత్రలో ప్రజలకు ధైర్యం చెబుతామని అన్నారు. 2023- 24 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తెలంగాణ లక్ష్యాలను నెరవేరుస్తామని తెలిపారు. దేశంలో గత ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన వ్యవస్థలను బిజెపి ప్రభుత్వం నాశనం చేస్తున్నది. దేశ ఆర్థిక వ్యవస్థను బిజెపి కుప్ప కూల్చిందన్నారు. ప్రధాని తన స్నేహితులైన క్రోనీ క్యాపిటల్ లిస్టులకు ఈ దేశ సంపదను దోచిపెడుతున్నారు. బిజెపి నాశనం చేస్తున్న ఈ దేశాన్ని కాపాడటానికి రాహుల్ గాంధీ కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు భారత్ జోడో యాత్ర నిర్వహించారు. రాహుల్ గాంధీ ఇచ్చిన సందేశాన్ని హాత్ సే హాత్ జోడో అభియాన్ యాత్ర కొనసాగింపుగా చేస్తున్న పాదయాత్ర ద్వారా ప్రతి గడపగడపకు తీసుకువెళ్తామని, కాంగ్రెస్ పార్టీ భావజాలమే దేశానికి, రాష్ట్రానికి ఏకైక ప్రత్యామ్నాయ మార్గం అని ఇంటింటికి చెప్తామని అన్నారు. ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు చేస్తున్న పాదయాత్రలో అన్ని జిల్లాల అధ్యక్షులు, పిసిసి ఉపాధ్యక్షులు, పిసిసి ప్రధాన కార్యదర్శులు, పిసిసి సభ్యులు, పార్టీ యంత్రాంగాన్ని భాగస్వాములు చేసే పర్యవేక్షణ ఏఐసిసి నిర్వహిస్తున్నది. పాదయాత్ర లో భాగంగా మంచిర్యాల, హైదరాబాద్ శివారు, ఖమ్మంలో భారీ బహిరంగ సభలు ఉంటాయి. ఈ బహిరంగ సభలకు అఖిలభారత కాంగ్రెస్ పార్టీ నాయకులను తీసుకురావడానికి ఏఐసీసీ ఇన్చార్జిలు కసరత్తు చేస్తున్నారు. ఏఐసిసి అధ్యక్షులు ఇచ్చిన ఆదేశాల ప్రకారం సీఎల్పీ నాయకుడిగా తెలంగాణలో పాదయాత్ర చేయడానికి మీ ముందుకు వస్తున్నాను. మీ శక్తి మేరకు నాతో నాలుగు అడుగులు వేసి కాంగ్రెస్ పార్టీకి జవసత్వాలు తీసుకొచ్చి బలోపేతం చేయాలని తెలంగాణ లక్ష్యాలు కాంగ్రెస్ ద్వారానే సాధ్యమని ప్రజలకు తెలియజెప్పి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి మన అడుగులు ఉపయోగపడాలి తెలంగాణ ప్రజల గుండెచప్పుడు అవసరాలు ఆశయాలని కాంగ్రెస్ అజెండగా మార్చుకొని నడుద్దామని కాంగ్రెస్ శ్రేణులకు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రగతిశీల వాదులు ప్రజాస్వామికవాదులు మేధావులు కళాకారులు తెలంగాణ కోసం పోరాడిన పోరాట యోధులు ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు జరిగే నా పాదయాత్రలో భాగస్వాములై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ మీడియా సమావేశంలో ఏఐసీసీ కార్యదర్శి రోహిత్ చౌదరి, ఏఐసిసి కార్యక్రమాలు అమలు కమిటీ చైర్మన్ ఏలేటి మహేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ప్రేమ్ సాగర్ రావు తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ కార్పొరేటర్లపై చిన్న చూపా ?

మొదటి పేజీ తరువాయి..

రాష్ట్ర ప్రభుత్వం స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ కింద 50 కోట్ల రూపాయలను విడుదల చేసిందని అన్నారు. ఆ ఫండ్ కార్పొరేషన్ పరిధిలో డివిజన్ల అభివృద్ధికి ఉపయోగించాల్సి ఉందని అందుకు అనుగుణంగా డివిజన్ కార్పొరేటర్ల సమక్షంలో ఆయా డివిజన్ కార్పొరేటర్ల కు నిధులు పంపిణీ చేయాల్సి ఉందని అన్నారు. కానీ స్థానిక ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్పొరేటర్ల డివిజన్ లకు, ఇండిపెండెంట్ కార్పొరేటర్ల డివిజన్ లకు నిధులు కేటాయించకుండా తీవ్ర అన్యాయం చేశారని అన్నారు. అభివృద్ధి అంటే అధికార పార్టీ కార్పొరేటర్ల డివిజన్లు మాత్రమే కాదని అన్ని డివిజన్లు అభివృద్ధి చెందినప్పుడే అసలైన అభివృద్ధి అని అన్నారు. కార్పొరేషన్ అభివృద్ధికి ప్రభుత్వం ఎంత మొత్తం కేటాయించిన దాన్ని అన్ని డివిజన్లకు సమానంగా పంచాలని విజ్ఞత లేదా అని ప్రశ్నించారు. ప్రజాస్వామ్య బద్ధంగా ప్రజల చేత ఎన్నుకోబడ్డ ప్రజాప్రతినిధులపై చిన్నచూపు చూస్తే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. అభివృద్ధి అనేది పార్టీలకతీతంగా ఉండలే తప్పా డివిజన్ కార్పొరేటర్లు అధికార పార్టీ వార కదా అని చూడ కూడదనే సోయి మంత్రి కి లేదా అని విమర్శించారు. ఇప్పుడు నిధులు కేటాయించకుండా రేపు ఆ డివిజన్ లో ఓట్లు ఏ మొఖం పెట్టుకొని అడుగుతారో మంత్రి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. నిధులు మంజూరులో ఇప్పటికైనా తీరు మార్చుకొక పోతే కార్పొరేషన్ ముందు కాంగ్రెస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని హెచ్చరించారు. అనంతరం 27వ డివిజన్ కార్పొరేటర్ మిక్కిలినేని మంజులనరేంద్ర మాట్లాడుతూ... మంత్రి ఖమ్మం నియోజవర్గానికి ఎమ్మెల్యే నా లేకపోతే అధికార పార్టీ డివిజన్లకే ఎమ్మెల్యే ఆత్మ పరిశీలన చేసుకోవాలని ఏద్దేవా చేశారు. మేము కూడా ప్రజల చేత ఎన్నుకోబడ్డ వారిమేనని ఏ పాపం చేసామని ప్రతిపక్షాల డివిజన్లకు ప్రభుత్వ నిధులు కేటాయించడం లేదని విమర్శించారు. మా డివిజన్ ప్రజల అగ్రహానికి గురికాకముందే ప్రతిపక్షాల డివిజన్లకు వెంటనే నిధులు కేటాయించాలని లేదంటే వారి ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. అనంతరం కార్పొరేటర్ దుద్దూకురి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... మున్సిపల్ కౌన్సిల్ సమావేశాలకు ప్రతి పక్ష పార్టీ కార్పొరేటర్ లను ఆహ్వానించకపోవడం రాజ్యాంగాన్ని ఖూనీ చేయడమే అని అన్నారు. విలీన గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేస్తుందని అన్నారు. ప్రభుత్వా అన్యాయాలను కరపత్రాల రూపంలో ప్రజలకు చేరవేస్తూ అక్రమాలను బయటపెడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విరితోపాటు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, కార్పొరేటర్లు పల్లెబోయిన భారతీ చంద్రం, ముస్తఫారఫీదా బేగం, కోప్పెర సరిత ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కవితపై బండి సంజయ్ అనుచిత వ్యాఖ్యలకు విరమించుకోవాలి

### సత్తుపల్లిలో ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఆధ్వర్యంలో మహిళలచే నిరసన

**(సత్తుపల్లి - విజయం న్యూస్)**



ఎమ్మెల్సీ కవిత పైన బిజెపి ఎంపీ బండి సంజయ్ ,చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆధ్వర్యంలో సత్తుపల్లిలో స్థానిక మహిళలచే నిరసన ర్యాలీ నిర్వహించి, బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం చేశారు. బిజెపి ఎంపీ బండి సంజయ్ దిష్టి బొమ్మ పై స్థానిక మహిళలు చెప్పు దెబ్బలు కొట్టి ఆగ్రహం వ్యక్తం చేసారు. ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య తో స్థానిక మహిళలు, బి.ఆర్.ఎస్. ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ దేశంలో ఉన్న మహిళలందరికీ బండి సంజయ్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేసి, పోలీసులు వెంటనే బండి సంజయ్ ను అరెస్టు చేయాలి డిమాండ్ చేశారు, ఎమ్మెల్సీ కవితపై బండి సంజయ్ వ్యాఖ్యలను ప్రతి మహిళా ఖండిస్తోందని, సంస్కారం మరిచి ఈర్షతో మాట్లాడుతున్నారని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కూసం పూడి మహేష్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, శీలపురెడ్డి హరికృష్ణ రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు మోనార్క రఫీ, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి, మల్లూరి అంకం రాజు, వార్డ్ కౌన్సిలర్లు అద్దంకి అనిల్, చాంద్ బాషా, తడికమల్ల ప్రకాశరావు, మందపాటి పద్మజ్యోతి, కంటే నాగలక్ష్మి, పలువురు బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## వధువును ఆశీర్వదించిన మార్కెట్ మాజీ చైర్మన్

**తల్లాడ మార్చి11 (విజయం న్యూస్)**

వైరా మండలం కొండకుడిమ గ్రామంలో దంత బోయిన సాజిగిరిరావు నాగమణి కుమార్తె ప్రధాన కార్యక్రమంలో వైరా వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ గుమ్మా రోశయ్య, మాజీ ఎంపీపీ కట్ట కృష్ణ అర్జున్ రావు పాల్గొని నూతన వధువును ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కొండకుడిమ మాజీ ఎంపీటీసీ వాకదాని వెంకటేశ్వర్లు, యాదవ సంఘం నాయకులు వాకధాని రామకృష్ణ, నాగరాజు కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.



# నేలకొండపల్లి మండల కేంద్రంలో బండి సంజయ్ దిష్టిబొమ్మ దగ్ధం

**- పోలీస్ స్టేషన్లో బండి సంజయ్ పై ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్ నేతలు**

(నేలకొండపల్లి/కూసుమంచి-విజయంన్యూస్)

ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గ వ్యాప్తంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కు వ్యతిరేకంగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. నేలకొండపల్లిలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వున్నం బ్రహ్మయ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పై బండి సంజయ్ అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా నేలకొండపల్లి ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. అనంతరం బండి సంజయ్ దిష్టి బొమ్మను దాన సంస్కారాలు చేశారు. ఈ సందర్భంగా బ్రహ్మయ్య మాట్లాడుతూ బిజెపి నాయకులు మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. బండి సంజయ్ పై కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమానికి మండల సెక్రటరీ వెన్నబోయిన శ్రీనుగారు,జిల్లావైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, సోసైటీ చైర్మన్ కోటిసైదిరెడ్డి, టౌన్ అధ్యక్షుడు మాజీ సర్పంచ్ వంగవీటి నాగేశ్వరరావు, సర్పంచుల సంఘం అధ్యక్షుడు గండు సతీష్, ఎంపీటీసీ శీలం వెంకటలక్ష్మి, మంగాపురం తండా సర్పంచ్ భూక్య సుధాకర్, మండలం నాయకులు మరికంటి రేణుబాబు, ఒకటో వార్డు నెంబరు కొండ కనక ప్రసాద్, వార్డు నెంబర్ కందరబోయిన భాను, మాజీ వార్డు నెంబర్లు పగిడికత్తుల రాంబాబు, కైలాస్ వెంకటేశ్వర్లు, మోర మల్లయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షుడు సురపల్లి వేణు నాదం, కుక్కల సామీలు, బచ్చలకూరి శ్రీను, గ్రామ శాఖ అధ్యక్షులు బుల్లి కొండ వెంకటనారాయణ, ఆయా గ్రామ శాఖ అధ్యక్షులు సర్పంచులు ఎంపీటీసీలు, యూత్ నాయకులు దాసరి ఉదయ్, లింగం ఎలమంద, చింతల వెంకటేష్, నాగేశ్వరరావు,పగిడికత్తుల వెంకటేష్, సోషల్ మీడియా అధ్యక్షుడు మాదాసు ఆదాం, సోషల్ మీడియా ఉపాధ్యక్షుడు గంధం నాగరాజు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అతి సంఖ్యలో పాల్గొన్నారు.



# బండిసంజయ్‌నీ అరెస్ట్ చేయండి

**- టూటౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్ యువజన విభాగం నాయకులు**

**- దిష్టిబొమ్మను దగ్ధం చేసిన నేతలు**

(ఖమ్మం-విజయం న్యూస్)

ఎమ్మెల్సీ కవిత పై బండి సంజయ్ చేసిన వ్యక్తిగత అనుచిత వ్యాఖ్యల పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ ఖమ్మం టూ టౌన్ పీఎస్ లో బీఆర్ఎస్ యువజన విభాగం ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ... బండి సంజయ్ వ్యాఖ్యలు మహిళా లోకం సిగ్గుపడే విధంగా ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ కవితకు బేషరత్ గా క్షమాపణ చెప్పాలనీ డిమాండ్ చేశారు. అనంతరం బండి సంజయ్ ఫ్లెక్సీలు దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యువజన విభాగం నగర అధ్యక్షులు దేవభక్తిని కిషోర్, ఉపాధ్యక్షులు మాటేటి కిరణ్,సరిపూడి గోపి,చిక్కుళ్ళ నాని, విజేత, క్రాంతి, వెంకటేశ్వర్లు, సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి పోరుతో..తెల్లంతో పయనం

**వరుస పర్యటనలు, ఘాటైన విమర్శలు.**

**నమ్మబలికి నట్టేట ముంచేశారు.**

**చెర నుండి విముక్తి వచ్చింది.**

**కార్యకర్తలకు, ప్రజలకు కష్టాల్లో అండగా ఉంటా..**

**తెల్లం రాకతో నూతన ఉత్సాహం.**

ములుగు/నూగురు వెంకటాపురం/ మార్చి 11/ (విజయం న్యూస్)

భారత రాష్ట్ర సమితి భద్రాచలం నియోజకవర్గం ఇంచార్జ్ తెల్లం వెంకటరావు వెంకటాపురం,వాజేడు మండలాలలో శుక్రవారం ఆకస్మికంగా పర్యటించారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భారాస పార్టీని వీడుతున్న విషయం విదితమే. ఆయన అనుసరుడైన తెల్లం వెంకటరావు కూడా భారాసాని వీడి తన అనుచరులను, ఆత్మీయులను, కార్యకర్తలను కలిసి బలాన్ని కూడగట్టుకునే పనిలో పడ్డారు. అందులో భాగంగానే నియోజకవర్గం అంతట వరుస పర్యటనలు చేస్తున్నారు.తెల్లం ఏ పార్టీలోకి వెళ్లిన భద్రాచలం శాసనసభ్యుడిగా విజయ పతాకం ఎగరవేయడమే ఎజెండాగా పనిచేస్తున్నట్లు తెలుస్తుంది. శుక్రవారం మండలానికి తెల్లం వచ్చినప్పుడు ఆయనను స్వాగతించిన తీరును బట్టి ప్రజాదరణ బలంగానే ఉన్నట్లు కనిపిస్తుంది. వెంట నడిచే వారిని, నడిపించే వారిని అన్ని విధాల ఆదుకుంటానని భరోసానిస్తూ భుజం తడుతున్న తీరు ముందుగానే ఎన్నికల వాతావరణం వచ్చినట్లు కనిపిస్తుంది. తనదైన శైలిలో రాజకీయ ఎత్తుగడలు వేస్తూ కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపుతున్నారు. తెల్లం భరోసాతో కొందరు సీనియర్ నాయకులు సైతం పార్టీని వీడుతున్నట్లు సమాచారం. కొందరైతే వారి మనసులో మాటను బాహాటంగా వ్యక్త పరుస్తున్నారు. ఎంతోకాలంగా ఇంటిలోని కొందరి ఆధిపత్య పోరుతో సతమతమైనట్లు, ఆపదలో ఆమడ దూరం ఉండేవారని వారి ఆవేదనను వెలిబుచ్చుకుంటున్నారు. ఇదే మాదిరిగా చాలామంది నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు



నలిగిపోయినట్లు తెలుస్తుంది. ఇలాంటి వారంతా తెల్లం భరోసాతో, పొంగులేటి అండతో తెల్లంతో పయనమయ్యేందుకు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం.

సొంత పార్టీలోనే ఉంటూ కేసిఆర్ పైనే సంచలనాత్మక వ్యాఖ్యలు చేస్తున్నప్పటికీ పార్టీ నుండి సస్పెండ్ చేయకుండా బారాస అధినేత మౌనం వహిస్తున్నాడంటే పొంగులేటి బలం ఏమిటో అర్థం అవుతుంది. భద్రాచలం నియోజకవర్గం లోని వెంకటాపురం, వాజేడు మండలాలకు పొంగులేటి శ్రీనివాసరెడ్డి గాలి సోకింది. పొంగులేటి అడుగుజాడల్లో నడిచే తెల్లం కూడా అదే రీతిలో విమర్శిస్తున్నారు. తన వాళ్లను, కార్యకర్తలను, ప్రజలను, ఆత్మీయుల చెంతకు వెళ్లకుండా కావాలనే ఆంక్షలు, ఆక్షేపణలు విధించేవారని ఘాటుగా స్పందించారు. గత ఎన్నికల్లో తనతో ఉంటూనే విషం కక్కారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. నమ్మబలికి నట్టేట మంచారంటూ మండి పడ్డారు. ప్రస్తుతం చెరసాల నుండి విడుదలైనట్లు, విముక్తి లభించినట్లు పేర్కొన్నారు. కొందరి ఒంటెద్దు పోకడలతో ఎంతోకాలంగా, ఎన్నో విధాలుగా, పలుమార్లు వ్యధ చెందిన వారు ఎందరున్నా తన వెంట నడవాలని పిలుపునిచ్చారు. ఎవరు కూడా కలత చెందాల్సిన అవసరం లేకుండా అన్ని వేళలా అండగా ఉంటూ ఆదుకుంటానని అభయమిచ్చారు. పార్టీలకతీతంగా పలువురి ప్రముఖులను పరామర్శించారు. కష్టాలు వచ్చినప్పుడే నిబ్బరంగా ఉండాలంటూ కొందరిని ఓదార్చారు. యువత సమాజం మార్పుకై రాజకీయంగా ఎదగాలంటూ ఆశీర్వదించారు. శీనన్న మన అందరి అండ అంటూ అభిమానుల్లో ఉత్సాహాన్ని నింపారు. నిజాయితీకి నిలువెత్తు రూపం పొంగులేటి అన్నారు. అలాంటి వ్యక్తి కి వేల సంఖ్యలో అండగా నిలవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. శీనన్న నిర్ణయంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో జెండా ఎగరవేయడం తద్యమని హితవు పలికారు.

## తెల్లం రాకతో నూతన ఉత్సవం:

ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాజకీయ వ్యూహం ప్రతిపక్షాల్లో హీట్ పుట్టిస్తుంది. తనదైన శైలిలో వ్యూహం రచించి జన సమీకరణ ఏర్పాటు చేసుకోవడంలో ఆయనకు ఆయనే సాటి అన్నట్లు వ్యవహరిస్తున్నాడు. నమ్ముకున్న ప్రతి ఒక్కరిని వెన్ను తడుతున్నాడు. ఉమ్మడి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ఎమ్మెల్యే అభ్యర్థులను ప్రకటిస్తున్నాడు. ప్రచారంలో దూకుడు పెంచాలని ఆదేశాలు ఇచ్చినట్లు అభ్యర్థులందరూ జోరు పెంచారు. తెల్లం కూడా పొంగులేటి సూచనల మేరకే నియోజకవర్గంలో పర్యటన చేస్తున్నట్లు తెలుస్తుంది. అందులో భాగంగానే వెంకటాపురం, వాజేడు మండలాలలో వరుస పర్యటనలు చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. తెల్లం రాకతో రెండు మండలాలలో ఎన్నికల వేడి షురూ అయింది. కార్యకర్తల్లో, నాయకుల్లో నూతన ఉత్సాహాన్ని తెల్లం రేకెత్తిస్తున్నారు. ఏదేమైనప్పటికీ తెల్లంతో జట్టు కట్టేందుకు మండలంలో చాలామంది సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తుంది. అదే జరిగితే కారు ఖాళీ కావడం ఖాయమని రాజకీయ విశ్లేషకులు వాపోతున్నారు. ఇప్పటికే చాలామంది నాయకుల్లో అలజడి మొదలైంది. ప్రముఖులకు, ప్రజాప్రతినిధులకు తెల్లం చెంతకు వెళ్ళొద్దంటూ చరవాణిలో పెద్దాయన గట్టి వార్నింగ్ ఇచ్చినట్లు విశ్వసనీయ సమాచారం. తెల్లం దెబ్బకు కారు పంచర్ పడుతుందా? లేదా? అన్నది తెలియాలంటే వేచి చూడాల్సిందే.

# ఏకకాలంలో 2 లక్షలు రైతు రుణమాఫీ

**- కాంగ్రెస్ అధికారం రాగానే గ్యాస్ సిలిండర్ ధర 500రూ.కే**

**- రైతు పంటకు గిట్టుబాటు ధర**

**- నేలకొండపల్లి మండలంలో కొనసాగుతున్న హాథ్ సే హాథ్ జోడో యాత్రలో టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు**

**- ఘన స్వాగతం పలికిన తండా వాసులు**

(నేలకొండపల్లి/కూసుమంచి-విజయంన్యూస్)

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఏకకాలంలోనే రూ. 2లక్షల రైతు రుణమాఫీ చేస్తామని, మాటిస్తే సీఎం కేసీఆర్ లా కాకుండా మాటతప్పేది ఉండదని టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు హామినిచ్చారు. శనివారం పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం శంకర్ గిరితండా గ్రామంలో కొనసాగుతున్న హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు గ్రామంలో పర్యటిస్తూ ప్రజలతో మమేకమై చేయి చేయి కలుపుతూ ప్రతి గడపను తట్టుతు అడుగు ముందుకేస్తున్నారు.. ఈ సందర్భంగా టిపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు ప్రతి గడపను తట్టుతూ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ... బీఆర్ఎస్ పార్టీ మోసపూరితమైన హామీలు ఇచ్చి అధికారాన్ని దక్కించుకొని ప్రజల సంక్షేమాన్ని తుంగలో తొక్కా రణి టిఆర్ఎస్ పై విరుచుకుపడ్డారు. మూడు ఎకరాల భూమి ఇస్తామని... డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని,రైతు రుణమాఫీ చేస్తామని మోసం చేశారు. కాంగ్రెస్ పార్టీ మీకు అండగా ఉంటుందని తెలియజేస్తూ ప్రతి సంక్షేమ పథకాన్ని కాంగ్రెస్ నిర్వర్తిస్తుందని తెలియజేస్తూ ప్రతి ఒక్కరి సమస్యలను తెలుసుకుంటూ వారి కష్టాలకు భరోసా ఇచ్చారు. భవిష్యత్తులో రాబోయేది,రైతు



రాజ్యమని,ఉత్సాహం నింపారు, నియంత్రత్వ అవినీతి పాలన అంతమొందించే సమయం ఆసన్నమైందని ఇక కొద్ది రోజులు సమయం ఉందని వచ్చేది కాంగ్రెస్ రాజ్యమేనని భరోసానిచ్చారు. టిఆర్ఎస్ పాలనతో



పాలేరు నియోజకవర్గం లో అన్ని వర్గాల ప్రజలు కష్టాల్లో ఉన్నారని ప్రభుత్వ నిర్లక్ష్యంతో సంక్షేమ పథకాలు అమలుకాక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, ప్రతి గడపను తట్టుతూ భవిష్యత్తులో కాంగ్రెస్ అధికారంలో వస్తుంది అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేకూరుతుందని భరోసానింపారు. టిఆర్ఎస్ పాలనతో విసుకు చెందిన ప్రజల కష్టాలను తెలుసుకుంటూ యాత్రలో ముందుకు సాగుతుండగా ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీగా తరలివచ్చారు.. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ సేవాదళ్ కన్వీనర్ బచ్చలికూరి నాగరాజు ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ, బాబు, యడవల్లి నాగరాజు, సుదర్శన్, యాతాకుల శ్రీనాథ్, లంజపల్లి వీరబాబు, గోణయ, సైదారెడ్డి, జంగం లక్ష్మి నారాయణ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## మెటమర్రి ఇందిరా మృతి పట్ల సంతాపం తెలిపిన సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని..

(రఘునాథపాలెం-విజయం న్యూస్)

పార్టీకు అన్ని వేళలా అండదండలు ఇస్తూ హార్దికంగా పార్టీ వెన్నంటి ఉన్న వ్యక్తి మెటమర్రి ఇందిరా అని సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పేర్కొన్నారు. శనివారం తెల్లవారుజామున ఖమ్మం నగరం సీపీఎం పార్టీ నాయకులు మెటమర్రి జగన్ మోహన్ రావు సతీమణి ఇందిరా అనారోగ్య కారణాలతో మృతి చెందారు. ఆమె భౌతికకాయానికి తమ్మినేని పార్టీ జెండా కప్పి ఘనంగా నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోతినేని సుదర్శన్, నున్నా నాగేశ్వరరావు, పొన్నం వెంకటేశ్వరరావు, యర్రా శ్రీకాంత్, కళ్యాణం వెంకటేశ్వరరావు, మాచర్ల భారతి, బండి రమేష్, బొగ్గువీటి సరళ, కోటేశ్వరరావు,వై విక్రమ్ తదితరులు సంతాపం తెలిపారు.

## ఆర్యవైశ్య కార్పొరేషన్ సాధనే ధ్యేయం

**- మార్చి 14న రిలే నిరాహార దీక్ష**

**- ఆర్యవైశ్య మహాసభ గౌరవ సలహాదారులు మేళ్లచెరువు వెంకటేశ్వరావు, జిల్లా అధ్యక్షులు వనమా వేణుగోపాల్**

ఖమ్మం, మార్చి 11(విజయంన్యూస్):

ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరావు ఆర్యవైశ్యులకు 2018 ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీ మేరకు తక్షణమే ఆర్యవైశ్య కార్పొరేషన్ ను ఏర్పాటుచేసి వెయ్యి కోట్ల రూపాయల నిధులను కేటాయించాలని ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ గౌరవ సలహాదారు మేళ్లచెరువు వెంకటేశ్వరావు, జిల్లా అధ్యక్షులు వనమా వేణుగోపాల్ అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్లో శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... ఆర్యవైశ్య కార్పొరేషన్ సాధన కోసం ఈనెల 14న ఖమ్మం ధర్నాచౌక్ లో ఖమ్మం నగర ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ఒకరోజు రిలే నిరాహారదీక్ష చేపడుతున్నట్లు వారు తెలిపారు. ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో పాల్గొని రిలే నిరాహారదీక్షను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర జనాభాలో 35 లక్షల మంది ఆర్యవైశ్యులు ఉన్నారని, వారిలో అనేకమంది పేదలు, మధ్యతరగతి వారు ఆర్థిక ఇబ్బందులతో మగ్గుతున్నారని అన్నారు. ఆర్యవైశ్యుల సంక్షేమాభివృద్ధికోసం.. తాము మూల స్తంభంగా ఉన్నామని, వారికి ఏ కష్టం వచ్చినా కంటికి రెప్పలా కాపాడుకుంటామని వారు తెలిపారు. ఆర్యవైశ్యుల ఆశయ సాధనకోసం ఎంతటి ఉద్యమానికైనా వెనుకాడభోమని అన్నారు. ప్రభుత్వం ఆర్యవైశ్యులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకునేందుకు తాము నిద్రపోము, నిద్రపోనివ్వమని తెలిపారు. ముఖ్యమంత్రి ఆర్యవైశ్యులకు ఇచ్చిన మాటకు కట్టుబడి వెయ్యి కోట్ల నిధులతో పూర్తి చట్టబద్ధత కల్పించి "తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్" ను వెంటనే ఏర్పాటు చేయాలని వారు కోరారు. ఈ విలేకరుల సమావేశంలో నగర అధ్యక్షులు గోళ్ళ రాధాకృష్ణ, ప్రధానకార్యదర్శి గుమ్మడివెల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు మాశెట్టి వరప్రసాద్, కార్యనిర్వాహక అధ్యక్షులు వెల్లంపల్లి వెంకట సుబ్బారావు, సభ్యులు కొంకిమల్ల మృత్యుంజయరావు, వెంపటి జగదీష్, ఆవోపా కృష్ణమూర్తి, విన్నమూరి సుబ్బారావు, బూర్ల పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.




# మహిళలను గౌరవించిన పార్టీ కాంగ్రెసే

## - అధికారంలోకి వస్తే 50శాతం రిజర్వేషన్ కల్పిస్తాం

## - జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గప్రసాద్

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

మహిళలకు అన్ని రకాలుగా అవకాశాలు కల్పించింది, మహిళలను గౌరవించిన పార్టీ ఏదైనా ఈ భారత దేశంలో ఉందంటే అది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ అన్నారు. మహిళలకు చట్టసభలో 35శాతం అవకాశం కల్పించింది నాటి ప్రధాని ఇందిరగాంధీ అని అన్నారు. ఆ నాటి నుంచి నేటి వరకు 35శాతం కొనసాగుతుందే తప్ప ఏ ఒక్క పార్టీ కానీ, ప్రభుత్వాలు కానీ రిజర్వేషన్ పెంచలేదన్నారు. శనివారం స్థానిక సంజీవరెడ్డి భవనంలోని ఐఎన్టీయుసీ నగర కమిటీ ఆధ్వర్యంలో, నరాల నరేష్ మోహన్ నాయుడు అధ్యక్షతన జరిగిన, కార్యక్రమంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పుర్కరించుకుని స్థానిక సంజీవ రెడ్డి భవన్లో కాంగ్రెస్ మహిళా కార్పొరేటర్ల కు మహిళా కార్మికులకు, సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ




కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు కొత్త సీతారాములు,కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వల్ల దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో పైచేయి గా ఉన్నప్పటికీ వారికి సరైన రక్షణ కరువైందని, వారికి సమాజంలో భద్రత లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలను అన్ని రంగాల్లో ముందుంచే బాధ్యత కాంగ్రెస్ మాత్రమే తీసుకుంటుందని, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కచ్చితంగా ఏఐసీసీ, పీసీసీ అధేశాల మేరకు 50శాతం రిజర్వేషన్ను కల్పిస్తామని హామినిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ల మిక్కిలినేని మంజుల నరేంద్ర, రఫీద బేగం, భారతి చంద్రం, కొప్పెర సరిత ఉపేందర్, నాయకులు సరస్వతి, విప్లవ కుమార్, సూర్య నారాయణ గజ్జి, రంగదాం, రాములు నాయక్, హనుమంతరావు, భద్రం కలిమెల, వేణు సిరంసెట్టి, గాదిరి బాబు, జయరాజు,తదితరులు పాల్గొన్నారు.




## ఖేలో ఇండియా విజేత" సాహితికీ ఘన సన్మానం



(ఖమ్మం-విజయం న్యూస్)

ఖమ్మం పట్టణానికి చెందిన వేముల సాహితి ఇటీవల జాతీయ స్థాయి ఖేలో వెయిట్ లిఫ్టింగ్ టోర్నిలో కాంస్య పథకం సాధించి తెలంగాణా రాష్ట్రానికే గర్వకారణంగా నిలిచింది. ఈ నేపథ్యంలో ఖమ్మం పట్టణం లో గల దుర్గ విరించి మల్టీ స్పెషలిటీ హాస్పిటల్, పే బ్యాక్ టు సొసైటీ, సవ్వడి మొబైల్స్ లు సయుక్త%శీ%గా సాహితీ కీ దుర్గా విరించి హాస్పిటల్ ప్రంగణం లో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. సాహితీ తో పాటు వారి తల్లి దండ్రులు లను శాలువా కప్పి సన్మానం చేసారు. సాహితీ కీ దుర్గా విరించి హాస్పిటల్ తరఫున జీ ఆర్ ఎల్ ట్రస్ట్ నుండి ఐదు వేల రూపాయలు, మరి కొంత మంది దాతలు పే బ్యాక్ టు సొసైటీ సభ్యులు రూ.6వేలు, కే దుర్గా ప్రసాద్ కలెక్టరేట్ ఉద్యోగి రూ.5వేలు మొత్తం గా రూ.16 వేలఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లడుతూ వేముల సాహితీ పేద కుటుంబం నుండి వచ్చింది అనీ అన్నారు. తండ్రి రంగారావు ఎలక్ట్రికల్ రిపేర్ లు చేస్తూ కూతుర్ని జాతీయ స్థాయి ప్లేయర్గా తీర్చి దిద్దరిని కొనియాడారు. ప్రభుత్వం, స్వచ్ఛందం సంస్థ లు మరింత చేయూత ను అందిస్తే మన , తెలంగాణా రాష్ట్రానికి, ఇండియాకీ అంతర్జాతీయ స్థాయిలో వెయిట్ లిఫ్టింగ్ లో బంగారు పథకం సాధించి రా దేశానికీ వన్నె తెచ్చి గర్వంగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ జిల్లా విజిలెన్స్ సభ్యులు గుంతేటి వీరభద్రం, దుర్గ విరించి హాస్పిటల్ డైరెక్టర్ డా కిరణ్ కుమార్ "పే బ్యాక్ టు సొసైటీ, వ్యవస్థాపకులు జంగం లక్ష్మణ్ రావు, సవ్వడి మొబైల్స్ ఓనర్ పి శ్రీనివాస్ లతో పాటు బి సి సంగం జిల్లా అధ్యక్షులు లిక్కి కృష్ణారావు, తహసీల్దార్ ప్రకాష్, జమ్మి జైపాల్ వల్లెపు సోమరాజు,పి రమ్య, మద్దెల విజయ్ పిరంగి రామదాసు, వి రాజు, సాయిబాబు, డి శ్రీనివాస్, అడ్వకేట్స్ కే శ్రీనివాస్ కే విజయ్, జి బాబు,వెంకటేశ్వర్ల, రమేష్, బాలస్వామి, ప్రభాకర్, కుటుంబరావు, దుర్గ విరించి హాస్పిటల్ సిబ్బంది తదితరులు సన్మాన కార్యక్రమంలో పాలొన్నారు.

## నేడు సత్తుపల్లి నియోజకవర్గ స్థాయి ఆత్మీయ సమ్మేళనం

(ఖమ్మం విజయం న్యూస్):

సత్తుపల్లి నియోజకవర్గ స్థాయి పొంగులేటి శీనన్న అభిమానుల ఆత్మీయ సమ్మేళనం ఈ నెల 12న ఆదివారం సత్తుపల్లి పట్టణంలోని ఎం.ఆర్ గార్డెన్స్ ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో జరగనుంది. ఈ మేరకు పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇంచార్జీ తుంబూరు దయాకర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సాయంత్రం 05.00 గంటలకు ప్రారంభమయ్యే ఈ ఆత్మీయ సమ్మేళనానికి సత్తుపల్లి నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని దయాకర్ రెడ్డి కోరారు.

## నెల మొదటి తేదీన వేతనాలు చెల్లించాలి

**- తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ డిమాండ్.**

(కూసుమంచి-విజయం న్యూస్)

నెల మొదటి తేదీకి చెల్లించాల్సిన వేతనాలు 11వ తేదీకి వచ్చినా జమ కాకపోవటం ప్రభుత్వ అసమర్ధతను చాటుతుందని టీఆర్టీఎఫ్ విమర్శించింది. వేతనాలు సకాలంలో అందక ఈఎంఐలు చెల్లించాల్సిన ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు పెనాల్టీలు చెల్లించుకోవాల్సి వస్తుందని, ఈ పరిస్థితిని మార్చి ప్రతినెల 1వ తేదీన వేతనాలు చెల్లించాలని, ఈకుబేర్ లో ఉన్న పెండింగ్ బిల్లులన్నింటినీ చెల్లించాలని జిల్లా అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు గట్టిగుండ్ల దుర్గయ్య, కట్ట అనిల్ కుమార్ డిమాండ్ చేశారు. ప్రతినెల మొదటి తేదీ నాడు వేతనాలు చెల్లించాలని ప్రభుత్వ ఉత్తర్వులు ఉన్నప్పటికినీ, రోజుకు కొన్ని జిల్లాల చొప్పున వాయిదాల పద్ధతిలో వేతనాలు చెల్లించమేమిటని వారు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షన్లు మరియు ఇతర ఏరియల్ బిల్లులు అందక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఆలోచన ధోరణి మార్చుకొని ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు చెల్లించాల్సిన బకాయిలు వెంటనే చెల్లించాలని, ప్రతినెల మొదటి తేదీ నాడు వేతనాలు, పెన్షన్లు చెల్లించాలని వారు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

## వ్యవస్థీకృత నేరాలపై

# నిరంతరం నిఘా

## - సీసీ కెమెరాల ఆవశ్యకత, ఏర్పాటుపై క్షేత్రస్థాయిలో దృష్టిలి

## - నేర సమీక్షలో పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్



**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**

పోక్సో యాక్ట్ , క్రైమ్ ఎగినెస్ట్ ఉమెన్ , ఎస్సీ ఎస్టీ , గ్రెవ్ కేసుల్లో విచారణ వేగవంతం చేసి చార్జ్ షీట్ సకాలంలో దఖాలు చేసేలా పోలీస్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ తెలిపారు. శనివారం పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన నేర సమీక్ష సమావేశంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఖమ్మం కమిషనరేట్ అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో సీసీ కెమెరాల ఏర్పాటు పై విస్తృతంగా ప్రచారం చేయాలని, ప్రతీ గ్రామంలో ప్రజలు స్వచ్ఛందం గా భాగస్వామ్యమై సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేందుకు ముందుకు వచ్చేలా అవగాహన కల్పించాలని సూచించారు. కాలేజీలలో సైబర్ అవేర్నెస్ ప్రోగ్రాం, యాంటీ ర్యాగింగ్ పై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. చట్టవిరుద్ధంగా వ్యవహరించే క్రిమినల్స్, తీవ్రమైన నేరాలకు పాల్పడే నిందుతులపై పిడీ యాక్ట్ అమలు కోసం ప్రతిపాదన పంపాలని, ఆయా కేసుల్లో నిందుతులకు శిక్ష పడేలా చట్టపరమైన కఠిన చర్యలు చేపట్టాలని సూచించారు. పటిష్టమైన నిఘా వ్యవస్థ రూపొందించి జిల్లా సరిహద్దుల నుండి వచ్చే గంజాయి సరఫరా చేసే మూలాలను, కీలక వ్యక్తులను గుర్తించి తీవ్రమైన కేసులు నమోదు చేసి అక్రమ రవాణాను పకడ్బందీగా నియంత్రించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. ఆనంతరం పోలీస్ స్టేషన్ వారిగా పలు నేరాలపై సమీక్ష జరిపారు. నేర సమీక్ష సమావేశంలో అడిషనల్ డిసిపి (ఎల్అండ్ఓ) సుభాష్ చంద్రబోస్, అడిషనల్ డిసిపి (ఏఆర్) కుమారస్వామి, ఏసీపీలు గణేష్,రామోజీ రమేష్, రెహమాన్, ప్రసన్న కుమార్, రామానుజన్, వెంకటస్వామి, రవి,పాపారావు, సిసిఆర్బిసిఐ గోపి వ మరియు వివిధ పోలీస్ స్టేషన్ల సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.



# కూసుమంచిలో బండిసంజయ్ దిష్టిబొమ్మ దగ్ధం..

**(కూసుమంచి-విజయంన్యూస్)**

కూసుమంచి మండల కేంద్రంలో ఎమ్మెల్యే కందాళ ఉపేందర్రెడ్డి ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ కవిత పై బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలు ఖండిస్తూ, దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది.. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో మహిళలకు గౌరవం లేకుండా మాట్లాడుతునా బండి సంజయ్ ను వెంటనే అరెస్టు చేయాలని కవితపై చేసిన వ్యాఖ్యలను తక్షణమే వెనుకకు వెంటనే తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి మండలం పార్టీ అధ్యక్ష కార్యదర్శులు వేముల వీరయ్య మొహమ్మద్ ఆసిఫ్ పాష,ఆత్మ చైర్మన్ బాలకృష్ణ రెడ్డి,మహిళా పార్టీ అధ్యక్షురాలు అలివేలమ్మ,మల్లీడి వెంకన్న, ఎంపీటీసీలు బాలాజీ నాయక్, ఊడుగు జ్యోతివెంకటేశ్వర్లు, కో ఆప్షన్ సభ్యులు షేక్ అలీ, సర్పంచులు కాసాని సైదులు, బానోత్ కిషన్ నాయక్, రాయబారపు స్వాతిరమేష్, బానోత్ నాగేశ్వరరావు, బానోతు మమతఉపేందర్, జక్కుల



వెంకటేశ్వర్లు, జరుపుల పీప్లీ బిక్షం నాయక్, కౌసల్య లింగయ్య, మహిళా పార్టీ అధ్యక్షురాలు అలివేలమ్మ, ఏఎంసీ డైరెక్టర్ పడిశాల గోపి,సోషల్ మీడియా అధ్యక్షుడు వడ్త్యా బాలకృష్ణ, ఎస్టీ సెల్ అధ్యక్షుడు కోటి జాదవ్, ,ఎస్సీ సెల్ అధ్యక్షుడు గోపే రాము, బీసీ సెల్ అధ్యక్షుడు నూకల మల్లయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు కొక్కిరేణి సీతారాములు, సాయికుమార్, శీలం శంకర్, సంద్ర బజార్, కొండపల్లి సతీష్, నల్లమాటి శ్రీను, బానోతు శ్రీను నాయక్,గందు లింగయ్య, నాయకులు ఉపేంద్ర చారి, నాలాగాటి నాగయ్య, కట్ల నాగేశ్వరావు,వెంకట్రాం, జగిత్యా, సైదులు, శివ తదితరులు పాల్గొన్నారు.



## రాజకుమారిని అభినందించిన సీపీ

**(ఖమ్మం-విజయం న్యూస్)**

అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా భరోసా కేంద్రంలో విశిష్ట సేవకు గాను ఉమెన్ అచీవర్ అవార్డ్-2023 గుండ రాజ కుమారి కోఆర్డినేటర్ భరోసా సెంటర్, ఖమ్మం. రాష్ట్ర ప్రభుత్వం లక్ష రూపాయలు నగదుతో పాటు ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలను హనుమకొండలోని కాకతీయ విద్యాలయంలో మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ బుధవారం ఘనంగా సత్కరించారు. ఖమ్మం జిల్లాకు చెందిన గుండ రాజ కుమారి పోలీస్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న కోఆర్డినేటర్ భరోసా సెంటర్ లో ఈమె విధులునిర్వహిస్తున్నారు. పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ అంజలి, భరోసా ఇంచార్జ్, షీ టీం ఎస్సై ఉమా పాల్గొన్నారు.



## వందే భారత్ ట్రైన్‌కు తప్పిన ప్రమాదం..

**(ఖమ్మం-విజయం న్యూస్)**

సికింద్రాబాద్ నుంచి విశాఖపట్నం వెళ్తుండగా వందే భారత్ ఎక్స్ప్రెస్ కు ముప్పు తప్పింది.. ఖమ్మం జిల్లా చింతకాని- బోనకల్లు స్టేషన్లో మధ్యల పశువులు రైల్వేట్రాక్ దాటుతుండగా అతివేగంగా వచ్చిన వందేభారత్ ఎక్స్ప్రెస్ ఢీకొట్టడంతో పాక్షికంగా ట్రైన్ డ్యామేజ్ జరిగింది. సాయంకాలం ఆరు గంటల పది నిమిషాలకు ఈ ప్రమాదం జరిగింది. తిరిగి ఆరు గంటల 25 నిమిషాలకు బయలుదేరింది. ఎలాంటి నష్టం జరగలేదు..